# RAF SECTOR

## NEWS CLIP

## 20/09/19

**TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING**

**Sakshi (TS)**

రెడ్ రాకెట్ ఎవెన్యూ

# ప్లాంటేషన్ ఏర్పాటు చేయండి

- సీఎం ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్ మండలంలో ఆకస్మిక పర్యటన
- హరితహారం, ప్రత్యేక ప్రణాళికపై ఆరా



అలియాబాద్‌లోని ఎవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్క నాటుతున్న సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్, కలెక్టర్ ఎంవీ రెడ్డి

శామీర్‌పేట్: హరితహారం మొక్కల సంరక్షణ బాగుందని, స్థానిక సర్పంచ్‌లు, పాలకవర్గం చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్ అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని అలియాబాద్, మాజీద్‌పూర్ గ్రామాల్లో ఆమె జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డితో కలిసి ఆకస్మికంగా పర్యటించారు. రెడ్ రాకెట్ ప్లాంటేషన్ (అన్ని రకాల ఎరుపు రంగు పూల) మొక్కలను ఒకే చోట నాటేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె సూచించారు. అలియాబాద్ గ్రామ పరిధిలోని హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్‌రహదారి రోడ్డు పక్కన ఒకటిన్నర ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఎవెన్యూ ప్లాంటేషన్‌ను ఓఎస్డీ ప్రియాంకవర్గీస్ సందర్శించి, మొక్కను నాటారు. అనంతరం మజీద్‌పూర్ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు, వాటి సంరక్షణకు ఏర్పాటు చేసిన ఐరన్ ట్రీ గార్డులను పరిశీలించారు. అలాగే నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 30 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలపై ఆరా తీశారు. గ్రామంలో జనాభా ఎక్కువ ఉన్నందున సుమారు 3 ఎకరాల్లో శ్మశానవాటిక నిర్మించాలని సూచించి, అందుకు స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్ గోవర్ధన్‌ను ఆదేశించారు.

**మొక్కల వివరాలు రిజిస్టార్‌లో ఎందుకు నమోదు చేయలేదని ఆగ్రహం**

అనంతరం మజీద్‌పూర్ గ్రామంలో పర్యటిస్తూ... గ్రామంలోకి వెళ్ళే దారిలో నాటిన మొక్కలను, వాటి సంరక్షణకు ఏర్పాటు చేసిన ఐరన్ ట్రీగార్డులను పరిశీలించారు. గ్రామంలోని ఇంటింటికీ పంపిణీ చేసిన 6 మొక్కల వివరాలు రిజిస్టార్‌లో నమోదు చేయకపోవడంతో మజీద్‌పూర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ మోహన్‌రెడ్డిలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 రోజుల్లోగా మజీద్‌పూర్ గ్రామంలోని ప్రతీ ఇంటికి కరివేపాకు మొక్కను పంపిణీ చేయాలని స్థానిక సర్పంచ్, అధికారులను ఆదేశించారు. మజీద్‌పూర్ గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఆర్ఏఎఫ్ బెటాలియన్‌ను సీఎం ఓఎస్డీ ప్రియాంకవర్గీస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపీపీ యెల్లుబాయి, జెడ్పీటీసీ అనిత, ఎంపీటీసీ నగ్గ శ్రీనివాస్, ఆర్డీఓ లచ్చిరెడ్డి, డీపీఓ రవికుమార్, డీఎఫ్ఓ సుధాకర్‌రెడ్డి, సీపీఓ సౌమ్య, ఎంపీడీఓ వాణి, అలియాబాద్ సర్పంచ్ గుర్క కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మజీద్‌పూర్‌లో మహిళలతో మాట్లాడుతున్న ఓఎస్డీ ప్రియాంక వర్గీస్

99bn RAF under developing work in adopted village at Majidpura village distt. Medchal (TS)

# Photos of Deployment/ Fam-Ex Of RAF








**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**